క్లుప్తంగా

నేడు తులేకలాన్‌కు ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం రూరల్: నేడు ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్ గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పర్యటించ న్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్య క్రమాలను ప్రారంభిస్తారని ఎంపీడీఓ వెం కటమ్మ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యేతో పాటు సీనియర్ ఐపీఎస్ అధికారి బత్తుల శివధర్‌రెడ్డి కూడ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం నేడు

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించి, ఆ తర్వాత స్థానిక సాయి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహి స్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి తెలిపారు. కార్యక్రమానికి పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరుకాను న్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు తప్పక హాజరుకావాలని కోరారు.

సంక్షేమంతో సంతోషం

కౌన్సిలర్ మల్లేశ్



బ్రాహ్మణపల్లి చెరువులో చేపలను వదులుతున్న కౌన్సిలర్ మల్లేశ్

తుర్కయంజాల్: ప్రభుత్వం అందిస్తున్న సం క్షేమ పథకాలతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని పురపాలక సంఘం పరిధిలోని బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మల్లేశ్ అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం బ్రాహ్మణపల్లిలోని చెరు వులో స్థానిక మత్స్యకారులతో కలిసి చేప పిల్ల లను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న చేపపిల్లల పంపిణీతో మత్స్య సంపద పెరుగు తుందన్నారు. ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల్లో కష్టాలు తీరాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకా రులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హి సేవ'లో భాగస్వాములవ్వండి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ శ్రీకాంత్

తుర్కయంజాల్: స్వచ్ఛతా హి సేవా కార్యక్ర మంలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ కమిషనర్ సీ.హెచ్. శ్రీకాంత్ కోరారు. శనివారం పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇళ్లలో చెత్తను ఆరు బయట వేయకుండా, చెత్తను సేకరించే ఆటోలకు అందజేయాలని సూచించారు. తల్లి దండ్రులకు కూడా స్వచ్ఛతపై అవగాహన కలి ్పంచాలని కోరారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞను చేయించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'మిలాద్ ఉన్ నబి'

ఆమనగల్లు: మిలాద్ ఉన్ నబి పండుగను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమ నగల్లు సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. పట్ట ణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మిలాద్‌ఉన్ నబి ర్యాలీని ఈ నెల 28న కాకుండా అక్టోబర్ 1 న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే, ర్యాలీ సందర్భంగా ఎదు రయ్యే సమస్యలను వారు పోలీసులకు వివరిం చారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడు తూ.. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలు నిర్వహించే ర్యాలీకి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ర్యాలీ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తామని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ బాల్‌రాం, వివిధ మసీదు కమిటీ అధ్యక్షుడు మాసూం, గౌస్, ఖాదర్‌ఖాద్రి, మాజీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్నాతకోత్సవం

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని గుం తపల్లి గ్రామంలోని అవంతి విద్యాసంస్థల ఆవరణలో శనివారం ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్న పట్టభద్రు లైన విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అవంతి విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్యే శ్రీనివాస్ రావు, జెఎన్‌టీయూహెచ్ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కేఎం లక్ష్మ ణరావు, జాతీయ రక్షణశాఖ డైరెక్టర్ డాక్టర్ మృత్యుంజయరెడ్డి, సైబర్ సెక్యూరిటీ విభా గాధిపతి ప్రసన్నకుమార్‌లు ముఖ్య అతిథు లుగా హాజరై.. 2018–2022, 2019–2023వ సంవత్సరంలో పట్టభద్రులైన విద్యార్థినీ, విద్యార్థులకు పట్టాలు, బహుమతులను అం దజేశారు.

స్వప్నం సాకారం

- ఫలించిన సర్పంచ్ ప్రయత్నం
- బీటీ నిర్మాణానికి రూ.3 కోట్లు
- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం
- ప్రయాణం సురక్షితం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

తలకొండపల్లి: గుంతలు.. దారుణంగా దెబ్బతిన్న రోడ్డు. ఇరుకు రోడ్డుపై నిత్యం ప్రమాదాలు. ఆర్టీసీ అధికారులనే హడలెత్తించిన ఈ రహదారికి ఎట్టకే లకు మోక్షం లభించింది. మండలంలోని వీరన్నప ల్లిలోని మట్టిరోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో రాక పోకలు సాగించలేక అవస్థలు పడ్డారు. వర్షకాలంలో అయితే ఈ రోడ్డు దుస్థితి మరీ దారుణం. అడుగ డుగుకూ ఓ గుంత. గుంతల్లో మోకాలిలోతు నీళ్లు. ఆర్టీసీ బస్సులు దిగబడి ముందుకు వెళ్లేందుకు మొరాయించేవి. ఫలితంగా ఎర్ర బస్సులను ఈ రోడ్డుపై రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసీ నిర్ణయంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వణికిపోయేవారు.

సర్పంచ్ చొరవతో నిధులు

గట్టుఇప్పలపల్లి నుంచి వీరన్నపల్లి మీదుగా దొం గరోడ్డు కల్వకుర్తి గేట్ వరకు 5 కిలోమీటర్ల దూరం మేరకు బీటీ రోడ్డు నిర్మించాలని సర్పంచ్ నాగమణి ఆధ్వర్యంలో గతంలో ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, ఆందోళనలు చేపట్టారు. సంబం ధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిప త్రాలు కూడా అందజేశారు. అయినా అధికారుల్లో ఏ మాత్రం చలనం కనిపించలేదు. ఎట్టకేలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బీటీ నిర్మాణానికి రూ.3 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రక టించారు.

బీటీ నిర్మాణంతో 10 గ్రామాలకు మేలు

బీటీ రోడ్డు నిర్మిస్తే చుట్టు పక్కల పది గ్రామాలకు రవాణా సులభతరం కానుంది. ముఖ్యంగా గట్టుఇ ప్పలపల్లి, వీరన్నపల్లి, మెదక్‌పల్లి, చౌదర్‌పల్లి, ఇప్ప పాడు, కేస్లీతండా, కుప్పగండ్ల, కోరింతకుంటతం డా, మేఘిలీతండా, తుమ్మలకుంట తండాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. రోడ్డు మర మ్మతులు పూర్తైతే ఆర్టీసీ బస్సులను యథావిధిగా నడుపనున్నారు.



వీరన్నపల్లి-కల్వకుర్తి దొంగరోడ్డు

స్వప్నం సాకారం



ఈ ప్రాంతం నుంచి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, ఆందోళనలు చేపట్టాం. ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు నిధులు మంజూరు చేశారు. దీంతో ప్రయత్నానికి ఫలితం దక్కింది.

– నాగమణి, సర్పంచ్, వీరన్నపల్లి

ప్రయాణం సులభతరం



రోడ్డు నిర్మాణంతో 10 గ్రామాల ప్రజలకు ఉపయోగక రం. మెరుగైన రవాణా సౌకర్యంతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారు. హైదరాబాద్, షాద్ నగర్, కల్వకుర్తి, తదితర పట్టణాలకు వెళ్లటానికి సులభంగా ఉంటుంది.

– కోడెల నరసింహ యాదవ్, రైతు, వీరన్నపల్లి

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

- సీఎం రిలీఫ్ ఫండ్‌పై అవగాహన కల్పించాలి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ఆర్థిక సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. రాయపోల్ గ్రామానికి చెందిన లాలయ్యకు రూ.32 వేలు, కిష్టమ్మకు రూ.30 వేలు, శేఖర్‌కు రూ.24 వేలు, మంజులకు రూ.16 వేలు, ఎండీ సలామ్‌బేగంకు రూ.12 వేల రూపాయల చెక్కులను అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

యాచారం: పేదలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుని, అప్పుల పాలు కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగా హన కల్పించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నక్కర్తమేడిపల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు రూ. 60 వేలు, నరసమ్మకు రూ. 32 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిధులపై అవగాహన లేక ఎంతో మంది పేదలు నష్టపో తున్నారని తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం పేదలకు వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్య క్షుడు రమేశ్‌గౌడ్, నక్కర్తమేడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శివలీల తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

దళితుల అభివృద్ధికే 'దళితబంధు'

బీఆర్‌ఎస్ నాయకుడు పరమేశ్



కడ్తాల్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్

కడ్తాల్: దళితుల సమగ్ర అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టిం దని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన మాట్లా డారు. సామాజిక వివక్ష, అణిచివేతకు గురవుతున్న దళితుల సమగ్ర అభివృద్ధి కోసం, సీఎం అహర్ని షలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీగా ని, ఏ ముఖ్యమంత్రిగాని దళితుల అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమం లో సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సమయంలో దళితుల స్థితి గతులను, కష్టాలను తెలుసుకున్నారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి అభ్యున్నతి కోసం దళితబంధు పథకం తీసుకువ చ్చారని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గానికి రూ.120 కోట్ల విలువ గల 1,200 దళితబంధు యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలి పారు. సమావేశంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీ ప్రియ, ముత్తికృష్ణ, కుమార్, దేవుల, గిరి నాయకులు ఉన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



సమ్మెలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు



ఆమనగల్లులో నిర్వహించిన సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో తమ న్యాయ మైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అం గన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె కొనసాగుతోం ది. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో సమ్మెలో భాగంగా 13వ రోజు అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్ష చేపట్టారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. సమ్మెలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, అలివేలు, రాజ్యలక్ష్మి, సంధ్య, లక్ష్మమ్మ, శాం తమ్మ, అలివేలు, రజిత, స్వరూప, సువర్ణ, అం జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

తలకొండపల్లి: తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు కోరారు. శనివారం తహసీల్దార్ కార్యా లయం ఎదుట అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పెన్షన్, ఈఎస్ ఐ, పీఎఫ్ వర్తించడంతో పాటు అన్ని సదుపా యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో చంద్రకళ, పుష్పమ్మ, అనంతమ్మ, గిరిజ, యాదమ్మ, మల్లమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

బీఎస్పీ మద్దతు

కడ్తాల్: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెం టనే పరిష్కరించాలని బీఎస్పీ కల్వకుర్తి నియోజక వర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అంగన్‌వాడీల సమ్మెకు బీఎస్పీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు, కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని, రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, గ్రాట్యుటీ, రిటైర్మెం ట్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర డిమాండ్లను పరిష్క రించాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అంగన్‌వాడీలకు అండగా ఉంటామని ప్రక టించారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోం దని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లింగం, నాయకులు రాజు మహేశ్ ఉన్నారు.

పేదల విద్య, వైద్యం, ఉపాధే లక్ష్యం

కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి

కడ్తాల్: నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా సహకారం అందిస్తానని కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ తండాలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయ నిర్మాణ పను లకు రూ.1 లక్ష రూపాయల చెక్కును అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్‌గౌడ్, వార్డు సభ్యులు సరితారమేశ్, వెంక టేశ్, మల్లేశ్‌నాయక్, చిరంజీవి, వినోద్, గోపి, సత్తయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉం డాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయ కుడు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయంలో శనివారం నిర్వహిం చిన ప్రత్యేక పూజల్లో రాఘవేందర్‌రెడ్డి పాల్గొ న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హను మాన్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. పురాతన ఆలయాల అభివృద్ధికి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీనివా స్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆలయ నిర్వాహకులు లక్ష్మణ స్వామి తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసు

కడ్తాల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమ స్యల పరిష్కారం కోసం ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు కురుమయ్య అన్నారు. సమ్మెలో భాగంగా శనివారం మధ్యాహ్న భో జన కార్మికులతో కలిసి నోడల్ అధికారి జంగ య్యకు సమ్మె నోటీసు అందజేశారు. అనం తరం కురుమయ్య మాట్లాడుతూ 2022 మార్చి 15న అసెంబ్లీలో సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రకటించారని, ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యమాల ఫలితంగా జీవో ఎంఎస్ 8 విడు దల చేశారని, పెండింగ్ బిల్లులు మాత్రం విడుదల చేయలేదని తెలిపారు. ప్రభుత్వం అదనంగా బడ్జెట్ కేటాయించకుండా, మెనూ చార్జీలు పెంచకుండా వారిని ఒత్తిడికి గురి చేస్తోందని విమర్శించారు.

ఇష్టానుసారంగా పడేయొద్దు

ఇబ్రహీంపట్నం: నిరుపయోగంగా ఇంట్లో ఉన్న వస్తువులను ఇష్టానుసారంగా పడే యొద్దని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసా గర్ సూచించారు. శనివారం స్వచ్ఛ సర్వేక్ష ణ్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాత చెప్పులు, ప్లాస్టిక్ వస్తు వులు, అట్టముక్కలు, పాతపేపర్లు, పాత బట్టలు తదితర వృథా వస్తువులను ఇష్టాను సారంగా ఎక్కడపడితే అక్కడ పడేయకుండా త్రిబుల్ ఆర్ సెంటర్స్ (రెడ్యూస్, రీయూజ్, రిసైక్లింగ్)లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శేరిగూడ, సీతారాంపేట, ఖానాపూర్‌లోని ఈ సెంటర్స్ ఉన్నట్లు చెప్పారు.

మహిళా బిల్లు ఆమోదంపై హర్షం

తలకొండపల్లి: మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందడంపై బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రం లో బీజేపీ మహిళామోర్చా జిల్లా నాయకురాలు శాంతకుమారి ఆధ్వర్యంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా ఏళ్ల నుంచి చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు పెండిం గ్‌లో ఉందన్నారు. ప్రధాని మోదీ హయాం లో మూడు దశాబ్దాల పోరాటం ఫలించిందన్నారు.

కడ్తాల్ క్రీడాకారుల ప్రతిభ



జిల్లా స్థాయిలో రాణించిన కబడ్డీ క్రీడాకారులతో ఉపాధ్యాయులు

కడ్తాల్: జిల్లా స్థాయి అండర్–14 కబడ్డీ పోటీలలో కడ్తాల్ జోన్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు జోనల్ క్రీడా కార్యదర్శి భీముడు తెలిపారు. శనివారం శేరిలింగంపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో, కడ్తాల్ జోన్ పరిధిలోని (ఆమనగల్లు, మాడ్గుల్, తలకొండపల్లి, కడ్తాల్) మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా, బాలుర అండర్–14 విభాగంలో కడ్తాల్ జోన్ కబడ్డీ జట్టు రెండవ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. అదే విధంగా టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఏడుగురు బాలురు, ముగ్గురు బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. టోర్నీలో గెలుపొందిన జట్టుకు ట్రోఫితో పాటు, ప్రశంసా పత్రాలు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సర్దార్‌నాయక్, నోడల్ అధికారి జంగయ్య, పీడీలు చంద్రమోహన్, రఘు మారెడ్డి, జ్యోతి, పీఈటీలు రాజు, సుశీల, రామకృ ష్ణారెడ్డి, ప్రసాద్, ఆనంద్‌బాబు, పరమేశ్, రమేశ్, కృ ష్ణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పోల్కంపల్లి ఎంపీ టీసీ రవీందర్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మం డలం నాగన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.2.20 లక్షల విలువ కలిగిన కంప్యూటర్, ప్రింటర్, మైక్‌సెట్, సైన్స్ పరికరాలను శనివారం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలికి రవీందర్ అందజేశారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామ న్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఆనంద్, ప్రధానో పాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నాగన్‌పల్లి పాఠశాలకు కంప్యూటర్ పరికరాలు అందజేస్తున్న ఎంపీటీసీ రవీందర్

వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటన

ఇబ్రహీంపట్నం: మంచాల మండలంలోని వివిధ గ్రామాలల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం శని వారం పర్యటించింది. వరి, పత్తి పంటలకు సోకిన తెగుళ్లను పరిశీలించారు. ఈనె దశలో ఉన్న వరి పం టకు కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉం దని, అక్కడక్కడ తామర పురుగు బెడద కూడ కని పిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఒక లీటర్ నీటికి 2 గ్రాముల కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్‌ను కలిపి వరి పంటపై పిచికారి చేయాలని రైతులకు సూచిం చారు. పత్తిలో రసం పీల్చు పురుగుల బెడద ఈ సమయంలో ఎక్కువగా ఉంటుందని ఇమిడాక్లో ప్రిడ్ 0.6 మి.లీటర్‌ను ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచనలు చేశారు.

బై బై గణేశా..

వినాయక చవితి వేడుకలను గ్రామాల్లో పట్టణాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తులు ఉత్సహంగా పాల్గొంటున్నారు. వినాయక ప్రతిమలకు ఘనంగా పూజలు నిర్వహించి మేళ తాళాలతో శనివారం ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. గణేశ్ మహారాజ్‌కు జై, బైబై వినాయక అంటూ ఉత్సాహంగా వినాయక విగ్ర హాలకు పూజలు చేసి నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



ఇబ్రహీంపట్నం: శ్రీరాంనగర్ కాలనీలో గణేశుడిని దర్శించుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్‌పర్సన్



ఆమనగల్లు: గణనాథుని నిమజ్జనం సందర్భంగా కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



సంకటోనిపల్లిలో వినాయకుడిని పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఎస్ఐ బాల్‌రాం



కడ్తాల్: పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు



ఆమనగల్లులో..

సమాన పనికి సమాన వేతనం

మున్సిపల్ కార్మికుల డిమాండ్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 3వ రోజుకు చేరుకుంది. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో మున్సిపల్ కార్మి కులు నిరాహార దీక్ష చేపట్టారు. మున్సిపల్ కార్మికు లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ స్థానిక అధ్యక్షుడు విజయ్‌కుమార్, కార్మికులు నర్సోజీ, మహేశ్, సురేశ్, నర్సింహ, ప్రశాంత్, దశరథ్, గోపి, చిట్టిబాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

అబ్దుల్లాపూర్‌మెట్: తమ సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ శనివారం పెద్ద అంబ ర్‌పేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగించారు.

మండలం ప్రకటించే వరకు దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మం డలం కేంద్రంగా ప్రకటించే వరకు దీక్షలు కొనసాగు తాయని జేఏసీ నాయకుడు రేణురెడ్డి స్పష్టంచేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు దీక్షలు చేస్తామని తెలిపారు. మండల పరిధిలోని గట్టుఇప్ప లపల్లి గ్రామాన్ని మండలముగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 83వ రోజుకు చేరుకున్నాయి. శని వారం మహిళా సంఘాల సభ్యులు దీక్షలో కూర్చు న్నారు. దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని వాపోయారు.